


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
## ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 1, జనవరి, 2026



# ఐదేళ్లుగా అగ్రహారం బ్రిడ్జి అవస్థలు

- "అసంపూర్తిగా ఆర్‌యుబి నిర్మాణం"
- స్థానిక ప్రజల ఇక్కట్లు

వివరాలు 2 లో..

**సూర్యా ప్రతినిధి ఖమ్మం :** ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారిలో నగర శివారు అగ్రహారం వద్ద రైల్వే వంతెన లేక వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారంగా 2020లో ఓవర్ బ్రిడ్జి నిర్మించారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు వాహనదారుల రాకపోకలకు అనుకూలంగా అగ్రహారం పాత రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి(ఆర్ యు బి) నిర్మాణానికి సుమారు రూపాయలు 18.50 కోట్లతో జూన్ 15 2021న శంకుస్థాపన చేశారు ఇది మొదలై ఐదు ఏళ్ళు దగ్గరకు వస్తున్నా పూర్తి కాకపోవటంతో పలు సమస్యలు ఎదురవుతున్నాయి "సమస్య ఏంటి"కోవిడ్ కారణంగా మొదట్లో కొన్ని నెలల పాటు పనులు ప్రారంభించలేదు తరువాత ఖమ్మం వైపు వంతెన నిర్మాణానికి కాంక్రీట్ గోడ నిర్మించారు రెండోవైపు పనులు ప్రారంభించే లోపే విజయవాడ కాజీపేట మూడో లైన్ ఏర్పాటు తెరపైకి వచ్చింది. ఈ లైన్ నిర్మాణం అగ్రహారం వైపు చేపట్టడంతో అలైన్ మెంట్ మార్చాల్సి వచ్చింది



## ఖమ్మం మరియు భద్రాద్రి జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం సూర్య బ్యూరో : ఉమ్మడి ఖమ్మం మరియు భద్రాద్రి జిల్లా ప్రజలందరికీ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2026 కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబం సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలని లివ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన శుభాకాంక్షలు తెలియజేశారు.




4లో

## పోలీసులు బాధ్యతగా పనిచేయాలి

వార్షిక తనిఖీల్లో డిఎస్పీ రవీందర్ రెడ్డి

# టెట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

వివరాలు 2 లో..




కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - టెట్ పరీక్షలు అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కీలకమైన పరీక్షలు కావడంతో ఎలాంటి లోపాలకు తావు లేకుండా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో టెట్ పరీక్షల నిర్వహణపై కలెక్టర్, అధనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యచందన, సంబంధిత శాఖల అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 2026లో 4, 5, 6, 8, 9, 11, 19, 20 తేదీలలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుండి 11.30 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2.00 గంటల నుండి 4.30 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయని చెప్పారు.

# టెట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

జిల్లాలో టెట్ పరీక్షలకు మొత్తం 1017 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని కలెక్టర్ వెల్లడించారు.టెట్ పరీక్షల నిర్వహణ నిమిత్తం జిల్లా వ్యాప్తంగా రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సుజాతనగర్ మండలం అబ్దుల్ కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్, పాల్వంచ మండలం అనుబోస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు.పరీక్షల పర్యవేక్షణ కోసం ముగ్గురు అబ్జర్వర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు నిరంతర పర్యవేక్షణ చేపట్టే విధంగా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు చేయాలని తెలిపారు.పరీక్షలు పూర్తిగా ఆన్లైన్ విధానంలో నిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని కంప్యూటర్లు, నెట్‌వర్క్ కనెక్టివిటీ సక్రమంగా పనిచేసేలా ముందుగానే పరిశీలించాలని, సాంకేతిక లోపాలు తలెత్తకుండా ఐటీ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. జనవరి 3వ తేదీన మాక్ టెస్ట్‌ను అబ్జర్వర్ల పర్యవేక్షణలో నిర్వహించి, అన్ని కంప్యూటర్లు సరిగా పనిచేస్తున్నాయా లేదా ధృవీకరించాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించే ప్రతి ఒక్కరినీ నిశితంగా పరిశీలించిన అనంతరమే అనుమతించాలని తెలిపారు. అభ్యర్థులు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరిగా తమ వెంట తీసుకురావాలని, గుర్తింపు కార్డు పరిశీలించిన తరువాతే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు.అభ్యర్థులకు పరీక్షా హాల్ వివరాలు సులభంగా తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, శౌచాలయాలు తదితర మౌలిక సదుపాయాలు



కల్పించాలని చెప్పారు. దివ్యాంగ అభ్యర్థులకు అవసరమైన సహాయకులను నియమించాలని సూచించారు.పరీక్షల సమయంలో మెడికల్ క్యాంపులు సిద్ధం చేసి, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడపాలని సంబంధిత అధికారులను సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, ముందుగానే జనరేటర్లు, ఇన్వర్టర్లు అందుబాటులో ఉన్నాయా లేదా పరిశీలించుకోవాలని తెలిపారు.పరీక్ష ప్రారంభానికి ముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు గంటన్నర ముందే చేరుకోవాలని, పరీక్ష సమయానికి 10 నిమిషాల ముందే గేట్లు మూసివేయాలని తెలిపారు. ఒకసారి గేట్లు మూసిన తరువాత ఎవరికీ లోపలికి అనుమతి ఉండదని, అలాగే పరీక్ష సమయం పూర్తయ్యే వరకు ఎవరినీ బయటకు అనుమతించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇన్విజిలేటర్లు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు లేదా లోపాలు తలెత్తితే సంబంధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.టెట్ పరీక్షలు ప్రశాంతంగా, న్యాయంగా, పారదర్శకంగా నిర్వహించే దిశగా అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్ అనుబోస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్, అబ్దుల్ కలాం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దయాకర్ రావు, అబ్జర్వర్లు, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాని ఏఐటియుసి నేతలు

### ఐఎన్టీయూసీ పై దూషిస్తూ అసత్య ఆరోపణలు చేస్తారా!

### ఐఎన్టియుసి కొత్తగూడెం రీజియన్ నాయకులు




**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్ ) -** సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ ఎన్నికైన తర్వాత కార్మికుల కు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఐఎన్టియుసి నీ దూషిస్తూ అర్థంలేని ఆరోపణలు చేయడము సరియైనది కాదని ఆ యూనియన్ కొత్తగూడెం రీజియన్ నాయకులు, వ్యాఖ్యానించారు. బుధవారం ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి ఎన్నికల్లో ఐఎన్టీయూసీ యూనియన్ కి గుర్తింపు వస్తే 6 గారంటీలో అమలు చేస్తామని ఐఎన్టీయూసీ ప్రకటిస్తే దానిని కాపీ కొట్టి అమలు చేయలేక చేసిన ప్రకటనలు పథకాలనే చూపిస్తూ తన చేతగానితనాన్ని రుజువు చేస్తుందని ఆరోపించారు. ఎన్నికలు అయిన వెంటనే సింగరేణి యాజమాన్యంతో, ప్రభుత్వంతో సంప్రదించి ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ నేతృత్వంలో 640 పైచిలుకు కారుణ్య ఉద్యోగాలు నియామక పత్రాలు ఇప్పించిన ఘనత ఐ ఎన్ టి సి కె దక్కుతుందని పేర్కొన్నారు. మూడు నెలలకు ఒకసారి డైరెక్టర్ స్థాయిలో జరిగే స్ట్రక్చర్ మీటింగ్ కు పాల్గొనకుండా బహిష్కరించి కార్మిక సమస్యలపై సంక్షేమంపై చర్చించకుండా కార్మికులను ఉద్యోగులను అన్యాయం చేసిన కార్మిక సంఘం ఏఐటీయూసీ. అని విమర్శించారు.136 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలను బహిష్కరించిన ఘనత కూడా ఏఐటీయూసీ కే దక్కుతుందని ఎద్దేవ చేశార.కార్మికులకు అన్యాయం జరిగే కొత్త కొత్త సర్క్యులర్లు ఏఐటీయూసీ పుణ్యమే అని విమర్శించారు. కారుణ్య ఉద్యోగాలకు సంబంధించి జరిగే మెడికల్ బోర్డు క్రమంగా జరగకపోవడం పట్ల గుర్తింపు సంఘం గా ఏఐటీయూసీ స్పందించకపోవడం విచారకరమని ఆరోపించారు. కార్మికుల సొంతింటి కల ఐ ఎన్ టి సియు తోనే సాధ్యమని తెలిపారు. సింగరేణిలో రాజకీయ జోక్యం అబద్ధమని కార్మికుల సమస్యలపై పోరాడి సాధించే సత్తువ ఐ ఎన్ టి యూ సి కి ఉందని కార్మిక సంఘముగానే కార్మికుల హక్కుల కొరకు ఐఎన్టీయూసీ పోరాటం చేస్తుందని వివరించారు.ఏఐటీయూసీ నిజంగా సంక్షేమం పట్ల శ్రద్ధ ఉంటే ఐఎన్టీయూసీ తో కలిసి వస్తే కార్మికుల సంక్షేమము హక్కుల కొరకు సంయుక్తంగా పోరాడుదామని, దీనికి ఆ యూనియన్ నేతలు సంసిద్ధమఅని ఆయన ప్రశ్నించారు. సర్కారు సంఘం అని ఐ ఎన్ టి యు సి ని విమర్శించడము సరికాదని విమర్శించారు.భవిష్యత్తులో అటువంటి చిల్లర విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. అలాగే కార్మికుల అగ్రహాన్ని కూడా ఏఐటియు సి చవిచూడవలసి వస్తుందని హెచ్చరించారు. యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, జనరల్ సెక్రెటరీ కేదం ఆల్బర్ట్, కొత్తగూడెం, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్లు. ఎండీ రజాక్, పితంబర్ రావు,డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి. రాజేశ్వరరావు,కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ మహిళా నాయకురాలు లలిత లక్ష్మి నాయకులు దీదుల రాజేశ్వరరావు, మల్లారపు కొమరయ్య, సకినాల సమ్మయ్య, గుడివాడ సీతారామరాజు, ఎస్ మధుసూదన్ రావు, చిన్ని బుక్య, భీముడు,మల్లికార్జున్, అజయ్, లింగయ్య ,బాబురావు తదితరులు పాల్గొన్నారు

# నూతన సంవత్సర 2026 కోర్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) -** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర 2026 కోర్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లాప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్, ఇతరు న్యామూర్తులు హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమనికి టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ వెల్లంకి వెంకటేశ్వర్లు,జిల్లా కన్వినర్ పడిసిరి శ్రీనువాసరావు మరియు టీపీసీసీ లీగల్ సెల్ జిల్లా నాయకులు ఆర్,విజయ్ కుమార్ వై,బాబూరావు,జి మహేష్,వి సుధాకర్ పప్పుల ప్రసాద్,జి నాగ రాజు ,మాలోత్ ప్రసాద్ .కె కుమార్ ,దొడ్డ ప్రసాద్ ,టి రమేష్ కె నవీన్ ,దేవదాస్ జి. శాంత తదితర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొత్తగూడెం ఏరియాలోని ఎన్‌సి డబ్ల్యూ ఎస్ ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్

### కొత్తగూడెం ఏరియా సింగరేణి యాజమాన్యం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్ )-** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను బుధవారం నిర్వహించడం జరిగింది. క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు 13మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకొగా వారి యొక్క అర్హత, కేటగిరి, పదవిని బట్టి పూర్తి పారదర్శకతతో వారికి క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించి వారికి క్వార్టర్స్ ను కేటాయించటం జరిగింది. 13 దరఖాస్తులకు గాను 05 మంది వారి అర్హతకు తగిన క్వార్టర్స్ ను తీసుకోగా, 01 ఒక్కరు కౌన్సిలింగ్ కి హాజరై క్వార్టర్స్ తీసుకోలేదు. మరో 07 మంది కౌన్సిలింగ్ కు హాజరు కాలేదు.ఈ కార్యక్రమంలో డివై పిఎం జి. హరీష్, తో పాటు కొత్తగూడెం ఏరియా ఏ.ఐ.టి.యు.సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి సెంటర్ కమిటీ మెంబర్ బి. రాజేశ్వరరావు, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, క్వార్టర్స్ కౌన్సిలింగ్‌కు హాజరైన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

# పొంగిలేటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దమ్మలపాటి వెంకటేశ్వరరావు



**ఇల్లందు ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఆయన నివాస గృహంలో ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర రావు మర్యాదపూర్వంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ కౌన్సిలర్లు మొగిలి లక్ష్మి - ఈశ్వర్,సయ్యద్ ఆజాం, వారా రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు కార్తీక్ పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డిని కలిసిన జాజుల, మడత

**ఇల్లందు ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ వెంకట్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన బిసి కులాల 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి తమ వంతు సహాయ సహకారాలను అందించాలని కోరారు.

# ఐదేళ్లుగా అగ్రహారం బ్రిడ్జి అవస్థలు

మొదటి పేజీ తరువాయి

మూడో రైల్వే లైన్ నిర్మాణ పనులు పూర్తయి ఏడాది దాటినా అధికారులు మేలుకోవడం లేదు నూతన అలైన్మెంట్ కనుగుణంగా భూసేకరణ పూర్తిచేసి ఆర్ యు బి నిర్మాణం పట్టా లెక్కిచ్చాల్సి ఉన్నా మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఇప్పటికైనా వేగంగా ఈ ప్రక్రియ పూర్తి చేసి వేసవిలో పనులు పూర్తిచేస్తే వచ్చే వర్షాకాలం నాటికైనా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. “స్థానికుల కష్టాలు“ అసంపూర్తి వంతెన నిర్మాణ ప్రాంతంలో వర్షపు నీరు నెలల తరబడి నిలిచి ఉంటుంది దీని నుంచి దుర్వాసన వస్తుంది రైతులు చిన్న వ్యాపారులు, చిన్నవాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. కొత్త కాలనీ, సీతారాంపురం అగ్రహారం కాలనీ శ్రీనివాసనగర్ వైపు నుంచి వచ్చే వాహనదారులు ఖమ్మం వైపు వచ్చేందుకు కొత్తూరు ముస్తాపానగర్ పరిసర ప్రాంతాలకు వెళ్లేందుకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం తిరిగి రైల్వే వంతెన మీదుగా రావాల్సి వస్తుంది

## గుండెపోటుతో ఆర్టీసీ బస్సులోనే ప్రయాణికుడు మృతి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం నుండి ఇల్లందు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణకుడు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.టేకులపల్లి మండలం సులానగర్ గ్రామానికిచెందిన,సూరేపల్లి .రాములు, (70)కుభార్య ఇద్దరు కూతుర్లుకలరు. పెద్ద కూతురు వివాహతురాలు కాగా, చిన్న కూతురు మానసిక వికలాంగురాలు. గ్రామంలో రోజువారి కూలిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. బుధవారం తన భార్య, కూతురుతో కలిసి, స్వగ్రామమైన సులానగర్ నుండి ఆర్టీసీ బస్సులో టేకులపల్లి లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో తన కూతురి పెన్షన్ డబ్బులు తీసుకోవడానికి వెళుతుండగా, మార్గమధ్యంలో హఠాత్తుగా గుండెపోటు రావడంతో బస్సులో కుప్పకూలిపోగా, వెంటనే స్పందించిన తోటి ప్రయాణికులు సిపిఆర్ చేసి, టేకులపల్లి లోని రిమ్స్ హాస్పిటల్ కుతరలించగా, డాక్టర్ పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారని రోదిస్తూ భార్య తెలిపింది.

## నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి




**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ,టేకులపల్లి ఎస్సై రాజేందర్, బోడు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎస్ఐ సోమేశ్వర్ అన్నారు.నూతన సంవత్సర వేడుకల నిబంధనలకు సంబంధించి బుధవారం ఆయన ప్రకటనను విడుదల చేశారు. మద్యం మత్తులో రోడ్లపై వేగంగా ఇష్టారాజ్యంగా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్కెస్ట్రా,సౌండ్ సిస్టం, డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలను ఆర్కెస్ట్రాలను సౌండ్ సిస్టంలను ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి టేకులపల్లి పరిధిలోని టేకులపల్లి, బోడు, ఆళ్లపల్లి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 4 ప్రత్యేక పోలీస్ బృందాల తో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తారని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగటం నిషేధించామన్నారు. మైనర్లు,యువకులు బైకు రైడింగులు చేసి ప్రమాదాలకు కారణం కావద్దని సూచించారు.మైనర్లకు బైకులు ఇచ్చే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు.

## మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించటమే లక్ష్యం గా పని చేస్తున్నామని ఎన్ పిడిసిఎల్ డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్ తెలిపారు. బుధవారం ఇల్లందు లోని 132/33 కే.వి ఉపకేంద్రం ను సి ఈ రాజు చౌహాన్ తో కలిసి పరిశీలించి గుండాల, ఆళ్లపల్లి మండలాల యొక్క వోల్టేజ్ మాక్సిమం, మినిమం లోడ్ వివరాలు తెలుసుకొని వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందించుటకు ట్రాన్స్కో సీఈ రాంకుమార్, ట్రాన్స్కో డి ఈ స్వామి తో చర్చించి పలు సూచనలు చేసారు. అనంతరం మండల పరిధిలోని ముత్తాపురం గ్రామం లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పల్లె బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు బోర్ మోటార్ ల దగ్గర తప్పనిసరిగా కెపాసిటర్ లు అమర్చుకోవాలని, రైతులు తమంతటా తాము ఎటువంటి రిపేర్ లు చేయరాదని ఎటువంటి సమస్య ఉన్న 1912 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యుత్ భద్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం మామకన్ను,గుండాల 33/11 కే.వి ఉపకేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో విద్యుత్ శాఖ అధికారులు మహేందర్, రంగస్వామి, వెంకటేశ్వర్లు, రామారావు, జగదీష్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంపైనే ప్రభుత్వ దృష్టి





### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

### సైడ్ డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అడుగులు వేస్తున్నారు.కోటి పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సైడ్ డ్రైనేజీల నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపనలు చేశారు. పీ కే ఒన్ సెంటర్, విటల్ రావు నగర్, శ్రీరామ్ నగర్ బస్తి, గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతాల్లో చేపట్టనున్న ఈ పనులు పూర్తయితే మణుగూరు పట్టణంలో వర్షాకాలంలో ఏర్పడే నీటి నిల్వలు, మురుగు నీటి సమస్యలు శాశ్వతంగా తొలగిపోతాయని, పట్టణ ప్రజలకు శుభ్రమైన వాతావరణం, మెరుగైన రవాణా సౌకర్యం, ఆరోగ్య భద్రత లభిస్తుందని ఎమ్మెల్యే పాయం స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అక్కడికక్కడే అధికారులను హెచ్చరిస్తూ పనుల్లో అలసత్వం సహించబోమని స్పష్టం చేసి, అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగంగా, ప్రజలకే ప్రయోజనం చేకూరేలా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అలాగే పేదల సంక్షేమంపై తమ ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోందని పేర్కొంటూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఐదు లక్షల రూపాయల విలువైన ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా అందజేస్తామని, మాటలకే పరిమితం కాకుండా చర్యల ద్వారానే అభివృద్ధిని చూపిస్తామని స్పష్టం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారమే తన రాజకీయ జీవిత ధ్యేయమని, ఎవరైనా, ఎలాంటి సమస్యతో అయినా తనను సంప్రదిస్తే న్యాయం చేయడం తన బాధ్యత అని, మణుగూరును ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఏఈ కె.సత్య , వర్క్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, అఖిల్ , శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్యామ్ పార్టీ టౌన్ అధ్యక్షులు శివ సైదులు,సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, ఐఎన్ టియూసి రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస రెడ్డి, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య , మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా , మణుగూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐతనబోయిన సతీష్ , యూత్ కాంగ్రెస్ నాయకులు సిరియాల చైతన్య నాయుడు , 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, మాజీ టౌన్ అధ్యక్షులు కురం రవి , రామిరెడ్డి , వార్డు సభ్యులు మాదాడి రాజేష్, బానోత్ లక్ష్మణ్ , పాలమూరు రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి-ఐటీడీఏ పి ఓ రాహుల్





**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థినులు బాగా కష్టపడి చదివి ఉత్తమ గ్రేడ్లు సాధించి తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాఠశాలకు మరియు మీ గ్రామానికి మంచి పేరు తీసుకొని రావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ విద్యార్థినీలకు సూచించారు. బుధవారం మణుగూరు మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించి గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఉన్నత పాఠశాల మరియు తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ముందుగా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించి ప్రైమరీ, పదో తరగతి విద్యార్థినిలతో ప్రత్యేకంగా ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాల గురించి ప్రైమరీ విద్యార్థినిలతో బోర్డుపై వ్రాయించి వారికి పలు సూచనలు చేశారు. అనంతరం పదవతరగతి విద్యార్థినిలతో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు అనేవి మీ జీవితానికి ఎంతో ముఖ్యమైనవని, అందుకు విద్యార్థినిలు ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని అర్థం చేసుకొని మరల మననం చేసుకుంటూ కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, మీ చదువుతోపాటు భవిష్యత్తులో మీరు ఏమి కావాలని మనసులో ఒక గోల్ ఎంచుకుని కెరీర్ గైడెన్స్ సంబంధించిన అంశాలపై దృష్టి సారించి ఇప్పటినుండే ప్రిపేర్ కావాలన్నారు.గత సంవత్సరం ఈ పాఠశాలలో చదివిన పదవ తరగతి విద్యార్థినిలు 99% గ్రేడ్ సాధించారని, ఈ సంవత్సరం 100% గ్రేడ్ వచ్చేలా విద్యార్థినిలు కష్టపడాలన్నారు. సబ్జెక్ట్ టీచర్లు విద్యార్థినిలు ఏ సబ్జెక్టులు అయితే వెనుకబడి ఉన్నారో వారిపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు పీరియడ్లు తీసుకొని పరీక్షలు నాటికి వారు పూర్తిస్థాయిలో ప్రతి సబ్జెక్టుపై భయం లేకుండా పరీక్షలు రాసేలా చూడాలన్నారు. అనంతరం పాఠశాలలో పార్క్ కంప్యూటర్ లో పిల్లలు పదాలకు సంబంధించిన మ్యాపింగ్ ఎలా చేస్తున్నారో పరిశీలించారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం పనులను పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తిచేసి మార్చి 31 నాటికి పూర్తిగా అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి అయ్యేలా చూడాలని ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్ ను ఫోన్ ద్వారా ఆదేశించారు.అనంతరం తహశీసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ లిస్ట్ కు సంబంధించిన అంశాలను పరిశీలించి ఓటర్ లిస్టులో ఫ్యామిలీ మెంబర్స్ మ్యాడింగ్ మరియు మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి కుటుంబంలోని సభ్యుల అందరి పేర్లు సక్రమంగా నమోదు చేయాలని తహశీల్దార్ నరేశ్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మహాలక్ష్మి, మణుగూరు తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు



**మణుగూరు రూరల్,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్ 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం నిర్వహించిన మెగా టాలెంట్ టెస్ట్ లో విజేతలైన వారికి బుధవారం కళాశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో బహుమతులను అందజేశారు. మొదటి,రెండవ మూడవ బహుమతులను మణుగూరు కు చెందిన లయన్ పిల్లారి శెట్టి హరిబాబు స్పాన్సర్ చేశారు.అదేవిధంగా మరొక నాలుగు స్కూల్స్ కు చెందిన విద్యార్థులకు నాలుగవ బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ముత్తంశెట్టి నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ ఎన్ సత్య ప్రకాష్ వివిధ ప్రైవేట్ మరియు ప్రభుత్వ స్కూల్స్ కరస్పాండెంట్స్ ,ప్రిన్సిపల్స్ టీచర్స్ మరియు లయన్స్ క్లబ్ మణుగూరు సెక్రటరీ ఎం.శ్రీనివాస్ లయన్స్ క్లబ్ మణుగూరు విజన్ ప్రెసిడెంట్ బి సురేష్ సెక్రటరీ కృష్ణ ట్రెజరర్ వి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

గురువారం 1, జనవరి, 2026

# పోలీసులు బాధ్యతగా పనిచేయాలి

## వార్షిక తనిఖీల్లో డిఎస్పీ రవీందర్ రెడ్డి





**మణుగూరు,ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)–** పోలీసులు బాధ్యతగా పని చేయాలని.. ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు.వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా స్టేషన్‌లోని అన్ని రికార్డులు, రిజిష్టర్లు, కేసుల డైరీలు, ఆయుధాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ సిబ్బందితో ఫిర్యాదుల సమావేశం నిర్వహించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి ఉన్నతాధికారులతో సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ భరోసా ఇచ్చారు. స్టేషన్ నిర్వహణ, కేసుల పురోగతి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సి ఐ పాటి నాగబాబు,ఎస్సైలు సి హెచ్ నగేష్,శ్రావణ్ కుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సరీ పనులు మొదలు పెట్టి బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి చేయాలి





## ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** కొత్త సర్పంచ్ ల ద్వారా వెంటనే నర్సరీ పనులు మొదలు పెట్టి బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి చేయాలని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి సూచించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందికి సమీక్ష సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వన మహోత్సవం ద్వారా నాటిన మొక్కలకు నీళ్లు పోపిస్తూ వాచ్ అండ్ వార్డు పేమెంటు ఇవ్వాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా శాంక్షన్ అయినా ఇందిరమ్మ హౌసింగ్ లబ్ధిదారులకు 90 రోజులు మస్టర్ పేమెంట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చెన్నకేశవులు, ఏపీవో పోరండ్ల రంగా,ఈసీ పుల్లయ్య గ్రామపంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర,సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి



**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్ )–** పినపాక నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, అధికారులకు మరియు పుర ప్రముఖులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి అత్యంత సన్నిహితులు గురిజాల గోపి బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతీ ఒక్కరూ న్యూ ఇయర్ లో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని,అందరి కుటుంబాలలో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.ప్రశాంతమైన వాతావరణంలో కొత్త ఏడాది వేడుకలను బంధువులు, స్నేహితులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

# జిల్లా ప్రజలకు కాంగ్రెస్ శ్రేణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజానీకానికి, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, పట్టణ, గ్రామస్థాయి నాయకులకు కార్యకర్తలకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ శుభ సందర్భంగా జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా లక్ష్మి నరసింహ హోమం

## అధిక సంఖ్యలో భక్తులు హాజరు

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** పట్టణం అల్లూరి సెంటర్లో కొలువై వున్న శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అత్యంత పవిత్రమైన రోజు మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాత్రి ఆలయ అర్చకులు గొడవర్తి రంగనాథచార్యులు ఆధ్వర్యంలో సుదర్శన సహిత లక్ష్మీనరసింహ హోమం అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. అత్యంత శక్తవంతమైన హోమం నిర్వహించడం వల్ల శత్రు నివారణ,దుష్టదోష నివృత్తి,ఇంటిలో శ్రేయస్సు పెంపు జరుగుతుందని అర్చకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ ఎంవీఎస్ కిరణ్ కుమార్,ఇరిగేషన్ సూపరింటెండెంట్ వీరన్న, ప్రముఖ వ్యాపారవేత్త సునీల్, అధిక సంఖ్యలో భక్త బృందం పాల్గొన్నారు.



# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దండా బత్తుల నరేష్



**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు అశ్వారావుపేట మండల యువ నాయకులు దండాబత్తుల నరేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కుటుంబం ఈ సంవత్సరంలో ఆర్థిక అభివృద్ధి సాధించాలని, ప్రతి ఒక్కరూ ఆనందంగా,ఆరోగ్యంగా ఉండాలని, పిల్లలు చదువులలో రాణించాలని,ప్రతి కుటుంబంలో ఆనందాలు సుఖ సంతషాలు వెల్లి విరియాలని ఆ భగంతుడిని ప్రార్థిస్తున్నట్లుగా మండల యువ నాయకులు దండా బత్తుల నరేష్ ఆకాంక్షించారు.

# పీఆర్టీయు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని విద్యా వనరుల శాఖ కార్యాలయంలో బుధవారం పీఆర్టీయు మండల అధ్యక్షులు ధారావత్ రమేష్ ఆధ్వర్యంలో సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ పీఆర్టీయు సంఘం 2026 క్యాలెండర్ ను మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియు మండల ప్రధాన కార్యదర్శి తేజావత్ కృష్ణ. జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంగోత్ వెంకటేశ్వరరావు, సంఘం సభ్యులు సంఘం సభ్యులు ఏనుగు వెంకటేశ్వరరావు, సంజీవరావు, వరప్రసాద్, మడకం మురళీకృష్ణ, ఆంగోతు రామ్మోహన్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని శ్రీనగర్ గ్రామ పంచాయతీలో గల ఎంపీపీ ఎస్ ఇందిరానగర్ పాఠశాలలో ఉపాధ్యాయులు, పిల్లలు సంయుక్తంగా నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం తిరుపతమ్మ, నరసమ్మ, నాగరాణి, జంగం సుమన్ పిల్లలతో కలిసి న్యూ ఇయర్ కేక్ ను కట్ చేసి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. అనంతరం పాఠశాలలో పిల్లలకు ముగ్గుల పోటీలను, ఫ్యాషన్ షోను నిర్వహించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనమునకు చికెన్, సేమ్యాను పిల్లలకు అందించారు.అనంతరం పిల్లలకు ముగ్గుల పోటీలలో, ఫ్యాషన్ షోలో విజేతలకు బహుమతులను అందజేయడం జరిగినది.

# జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు సర్వం సిద్ధం

## తెలంగాణ జట్టు ముందస్తు శిక్షణా శిబిరం ప్రారంభం



**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)–** 69వ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు సర్వం సిద్ధమౌతోంది. తెలంగాణ జట్టు కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు శిక్షణా శిబిరాన్ని ఏడుళ్ల బయ్యారం ఉప సర్పంచ్ గంగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన శిక్షణతో పాటు జట్టు సమన్వయం మరింత మెరుగుపరచుకుంటే జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ జట్టు తప్పకుండా విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సందీప్ రెడ్డి, కంది చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ కంది విజయ్ భరత్ రెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.డి.బి.వీరన్న, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు మాంజిలాల్ పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ జట్టు ఉత్తమ ప్రతిభ కనబర్చాలని, రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. శిబిరం ద్వారా క్రీడాకారులకు శారీరక దృఢత్వం, సాంకేతిక నైపుణ్యాలు, వ్యూహాత్మక అవగాహన పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# బిఆర్ఎస్ నాయకులు చందు నాయక్ సతీమణి కవితకు పరామర్శ



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** బిఆర్ఎస్ నాయకులు భూక్య చందు నాయక్ సతీమణి కవిత ఇటీవల అనారోగ్యంతో ఖమ్మం హాస్పిటల్‌లో చికిత్స పొందిన అనంతరం పాల్వంచలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ సందర్భంగా ఆమెను మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు స్వయంగా నివాసానికి వెళ్లి పరామర్శించారు.కవిత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు.అలాగే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ఫోన్ ద్వారా పరామర్శించి, ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, బిఆర్ఎస్ పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ్, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు సింధు తపస్వి, తదితరులు పాల్గొన్నారు.బిఆర్ఎస్ పార్టీ నేతలు కవిత త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో ఆనంద ఉత్సవాలతో న్యూ ఇయర్ వేడుకలు

## -స్మార్ట్ కిడ్జ్ క్యాలెండర్స్ ను ఆవిష్కరించిన పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య




















**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**
స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సంబురాలు అంబరాన్నం టాయి. పాఠశాల చిన్నారులు కొత్త ఏడాదికి సుస్వాగతం పలుకుతూ, నృత్యాలు చేస్తూ ఘనంగా వేడుకలు జరిపారు. తొలుత పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య న్యూ ఇయర్ కేక్ ని కట్ చేసి చిన్నారులకు తినిపి ంచారు. విద్యార్థులు తమ మిత్రులకు మిఠాయిలు పంచు తూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. కేరిం తలు కొడుతూ, స్టెప్పులు వేస్తూ సందడి చేశారు. అనంతరం స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ప్రచురిం చిన నూతన సంవత్సర క్యాలెండర్ లను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య ఆవిష్కరించారు. విద్యా ర్థుల ఫోటోలతో, పాఠశాల కార్యక్రమాలతో కూడిన ఈ క్యా లెండర్ ప్రత్యేకతను సంతరిం చుకోగా క్యాలెండర్ ను, గ్రీటింగ్ కార్డులను విద్యార్థుల తల్లిదండ్రులు అందరికీ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ శుభాలు అందించాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థులు మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని కోరారు. చదువుల్లోనే కాకుండా క్రీడా, సాంస్కృతిక, వైజ్ఞానిక అంశాల్లోనూ నూతన సంవత్సరంలో ఘనవిజయాలు సాధించి పాఠశాలకి,జిల్లాకి ఖ్యాతిని ఇనుమడింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య ,ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు







**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**
త్రివేణి పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కటింగ్ చేసి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే కొత్త సంవత్సరం క్యాలెండర్లను అందరికీ అందించడం జరిగింది. ఈ సందర్భంగా 2025 వ సంవత్సరం పూర్తయి 2026 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంలో లోకమంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని 2025 వ సంవత్సరంలో పొందిన శుభాలు ఆనందదా యకమైన అంశాలను మననం చేసుకుంటూ విచారకరమైన విషయాలను మాత్రం మరిచిపోతూ తిరిగి ఆనందాన్ని పొందడానికి నూతన సంవత్సరంలోకి అడుగు పెడదామని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ సర్వ శుభాలు శుభ ఫలితాలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న,ముస్తఫా, నయీమ్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుత విధినిర్వహణతో డిపిఓగా ఆశాలత ప్రజల మన్ననలు పొందారు...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-ఉద్యోగ జీవితం ముగిసినా, అందించిన సేవాభావం చిరస్థాయిగా నిలుస్తుంది**
**-ఖమ్మం డిపిఆర్సీ భవనంలో నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమంలో డిపిఓ ఆశాలత ను ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో గత 31 సంవత్సరాలుగా డిపిఓ ఆశాలత వివిధ హొదాలలో పనిచేస్తూ అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఎన్ఎస్పీ క్యాంప్‌లోని డి.పి.ఆర్.సి. మీటింగ్ హాల్‌లో ఉద్యోగ విరమణ పొందిన జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఆత్మీయాభినందన సన్మాన మహొత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి డిపిఓ దంపతులు ఆశాలత కమల్ రాజ్ లను జిల్లా కలెక్టర్ పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో ఆశాలత చూపిన నిబద్ధత, క్రమశిక్షణ ఇతర అధికారులకు ఆదర్శప్రాయమని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పంచాయతీల బలోపేతం, ప్రజలకు మెరుగైన సేవలతో ఆమె చేసిన కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ అన్నారు. ఉద్యోగ జీవితం అంతటా అంకితభావంతో పనిచేస్తూ శాఖకు మంచి పేరు తెచ్చారని, ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్నారని గుర్తుచేశారు.విధినిర్వహణలో నిరంతరం తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యుల సహకారం కూడా ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆశాలత కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందభరితమైన భావి జీవితాన్ని గడపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాస్, హౌసింగ్ పిడి బి. శ్రీనివాస్, వెంకటపతిరాజు, రాజేంద్ర ప్రసాద్, డివిజనల్ పంచాయతీ అధికారులు రాంబాబు, విజయలక్ష్మి, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు






**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
త్రివేణి పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కటింగ్ చేసి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే కొత్త సంవత్సరం క్యాలెండర్లను అందరికీ అందించడం జరిగింది. ఈ సందర్భంగా 2025 వ సంవత్సరం పూర్తయి 2026 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంలో లోకమంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని 2025 వ సంవత్సరంలో పొందిన శుభాలు ఆనందదాయకమైన అంశాలను మననం చేసుకుంటూ విచారకరమైన విషయాలను మాత్రం మరిచిపోతూ తిరిగి ఆనందాన్ని పొందడానికి నూతన సంవత్స రంలోకి అడుగు పెడదామని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లా డుతూ నూతన సంవత్సరం అంద రికీ సర్వ శుభాలు శుభ ఫలితాలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న,ముస్తఫా, నయీమ్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జుజ్జులరావుపేట మాజీ సర్పంచ్ .... మాజీ ఎంపీటీసీ కారు దిగి కాంగ్రెస్ బాట!

- ఎన్నికలు ముగిసినా ఆగని చేరికల జోరు.. హస్తం గూటికి 45 కుటుంబాలు

- మంత్రి పొంగులేటి సమక్షంలో చేరిక





కూసుమంచి : సూర్య (మేజర్ న్యూస్):
పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినా బిఆర్ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. తాజాగా కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి ఆ పార్టీ ముఖ్య నేతలే గట్టి ఎదురుదెబ్బ ఇచ్చారు. మాజీ సర్పంచ్ పడిశాల గోపి, మాజీ ఎంపీటీసీ బారి నాగేశ్వరరావు తమ అనుచర వర్గంతో కలిసి గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ బాట పట్టారు. ప్రధాన నేతల మూకుమ్మడి వలస కంచర్ల జీవన్ రెడ్డి నాయకత్వంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ కార్యదర్శి శ్రీరాముల రాము, మల్లెబోయిన వీరభద్రం, పడిశాల మహేష్ సహా దాదాపు 45 కుటుంబాలు బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాయి. గ్రామంలో ఆ పార్టీకి వెన్నెముకగా ఉన్న నేతలే ఒక్కసారిగా పార్టీ వీడటంతో జుజ్జులరావుపేటలో బిఆర్ఎస్ ఖాళీ అయినట్లయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజాక్షేమ పథకాలు, నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలే తమను కాంగ్రెస్ వైపు నడిపించాయని ఈ సందర్భంగా పడిశాల గోపి, నాగేశ్వరరావు పేర్కొన్నారు. "ప్రజల పక్షాన నిలిచే నాయకత్వమే మాకు ముఖ్యం.. అందుకే కాంగ్రెస్‌లో చేరాం" అని వారు స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో పట్టున్న నాయకులు హస్తం గూటికి చేరడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొని కొత్తగా చేరిన వారికి ఆహ్వానం పలికారు.

# కొత్త సంవత్సరంలో తీపి కబురు చెబుతాం

-రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

-మంత్రి పొంగులేటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ నేతలు



ఖమ్మం (సూర్య బ్యూరో):
కొత్త సంవత్సరంలో జర్నలిస్టులకు తీపి కబురు చెబుతామని రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో బుధవారం రాత్రి ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ నేతలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాలువ కప్పి, పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరం జర్నలిస్టులు అందరికీ సుఖ సంతోషాలతో పాటు, ఆరోగ్య ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, హరీష్ శ్రీధర్ శర్మ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు,పానకాలు, మెట్రో వెంకట రెడ్డి నల్లమోతు శ్రీనివాస్ యాదగిరి రవీందర్ ఉల్లోజు రమేష్ పాల్గొన్నారు.

# "ఊరేగింపు"సినిమా నిర్మాత" నటుడు డివిఎస్ నారాయణ కన్నుమూత





వైరా సూర్య ఆర్సి ః
వైరాకు చెందిన దార్న వెంకట సత్యనారాయణ (77) బుధవారం ఉదయం 6 గంటలకు హైదరాబాదు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఆయనకు భార్య.ఆరుగురు అమ్మాయిలు కలరు. డివిఎస్ నారాయణ వైరా గ్రామంలో పుణ్య దంపతులైన రామయ్య సీతమ్మలకు జన్మించారు. రంగస్థలం నటులుగా పేరెన్నిక గన్న నటులు ప్రయోక్త దర్శకులు ఖమ్మం నగరంలో నిర్మించిన ఊరేగింపు సినిమా నిర్మాత బాబు మోహన్ అన్నపూర్ణల వంటి సినీ కళాకారులతో ఎన్నో నాటకాలలో పాత్రలు పోషించిన ఉత్తమ నటులు డివి ఎస్ నారాయణ వీరు ఏక్ దిన్ కా సుల్తాన్ హాస్య నాటికను 125 ప్రదర్శనలు తులసీ తీర్థం 50 ప్రదర్శనలు ఒక దీపం వెలిగింది సాంఘిక నాటికను 30 ప్రదర్శనలు ఇచ్చి ప్రజల అభిమానాన్ని చోరగున్న సీనియర్ రంగస్థలం నటులు జిల్లాలో కళాకారులు స్నేహితులు ముద్దుగా డివిఎస్ అని పిలుస్తుంటారు. ఒక దీపం వెలిగింది నాటికను ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి ఎన్నో అవార్డులను గెలుచుకున్నారు సాతులూరి సంపత్ కుమార్ అసోసియేషన్ స్థాపించి వీరు పరీక్ష ఇంటర్వ్యూ తెరవెనుక కుక్క వశీకరణం మొదలైన సాంఘిక నాటకాల్లో కళాకారులుగా జీవించారు.వైరాలో అనేక నాటక ప్రదర్శనలు ఇచ్చారు. ఆగస్టులో ఖమ్మంలో నెల వెన్నెల కార్యక్రమాల్లో ఖమ్మం కళాపరిషత్ ప్రజానాట్యమండలి అమరజీవి అన్నా బత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ వారు ఘనంగా సన్మానించి జిల్లా కలెక్టర్ చే అవార్డును అందజేశారు ఖమ్మం జిల్లాలో ఆణిముత్యం లాంటి కళాకారుడిగా గుర్తింపు పొందిన సీనియర్ కళాకారులు డివిఎస్ నారాయణ మృతి చెందటం పట్ల నాటక రంగానికి తీరని లోటు జరిగిందని తోటి కళాకారులు డాక్టర్ నాగబత్తిని రవి షేక్ సొందుహెబ్ దాసరాజు కుటుంబరావు కట్టా కృష్ణార్జునరావ్ ఏడు నూతల బుచ్చి రామారావు నాగబత్తిని భాస్కరరావు ఊరుకొండ వెంకటేశ్వరరావు సంపసాల వరదరాజు షేక్ పాషా చెరుకుమల్లి వెంకటేశ్వరరావు చల్లా కృష్ణారావు సూతకాని ప్రేమ్చంద్ బొర్రా రాజశేఖర్ సూతకాని జైపాల్ పెనుగొండ రామారావు బొర్రా గోవిందరావు దార్నా రాజశేఖర్ కట్ల రంగారావు మేడ ప్రసాద్ సూతకాని శ్రీకాంత్ నాయుడు సత్యనారాయణ నూతి వెంకటస్వామి నూతి సత్యనారాయణ ఐలూరి జగన్ మోహన్ రెడ్డి తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి మాదినేని లక్ష్మణరావు మాదినేని దుర్గప్రసాద్ వనమా విశ్వేశ్వరరావు నూకల ప్రసాదరావు మిట్టపల్లి సత్యంబాబు పెద్ద ప్రోలు లక్ష్మయ్య లగడపాటి ప్రసాద్ పెరుగు గోపాలకృష్ణ . సయ్యద్అతావుల్లా.తదితరులు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల





ఖమ్మం (సూర్య బ్యూరో):
....సీఎం రేవంత్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల ....నూతన సంవత్సరంలో రైతులకు మహర్దశ పట్టేలా ప్రజా ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించిన మంత్రి తుమ్మల

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

## ప్రజా సంక్షేమమే పరమావధి-మాజీ ఎంపీ నామ



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):
బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, విజయాలు, శాంతి నింపాలని ఆయన ఆకాంక్షించారు. గత సంవత్సరం ఎదురైన కష్టాలు, సవాళ్లు కొత్త సంవత్సరంలో తొలగిపోయి, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని పేర్కొన్నారు. రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని, కష్టానికి తగిన గిట్టుబాటు ధరలు లభించాలని, ఈ ఏడాది అయినా యూరియా కొరత సమస్యలు పూర్తిగా తొలగాలని నామ ఆకాంక్షించారు. యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడాలని, వారి కలలు సాకారం కావాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందంజ లో ఉండాలని, వారి భద్రత, గౌరవం కాపాడబడాలని పేర్కొన్నారు. విద్యార్థులు చదువులో రాణించి ఉత్తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలని, అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతూ, ప్రజా సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతానని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలుకాకపోవడం బాధాకరమని తెలిపారు. కనీసం ఈ ఏడాది అయినా ప్రజల ఆకాంక్షలను గౌరవించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం ప్రజలందరికీ శుభప్రదంగా ఉండాలని భగవంతున్ని నామ ప్రార్థించారు

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**-అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**
**-కల్లూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**









**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 31 :**
గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం కల్లూరు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. రూ. 2 కోట్లతో నారాయణపురం నుండి పేరువంచ వరకు బిటి రోడ్డు, రూ. 4 కోట్లతో నారాయణపురం నుండి కొర్లగూడెం ఆర్ అండ్ బి రోడ్ నుండి రామకృష్ణపురం వరకు బిటి రోడ్డు, రూ. 7 కోట్లతో పేరువంచ నుండి కుప్పనకుంట్ల వరకు బిటి రోడ్డు, రూ. 2 కోట్లతో కొత్త నారాయణపురం నుండి ఎన్ఎస్పీ కెనాల్ లిఫ్ట్ వరకు నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎటువంటి వెనుకడుగు వేయకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో వందకు వంద శాతం ప్రతి గ్రామానికి అవసరమైన రోడ్లు, మౌళిక సదుపాయాల కల్పన చేస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చేందుకు ప్రభుత్వం పని చేస్తున్నదని, పేదలకు సన్న బియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుతో పాటు పాత రేషన్ కార్డులో పేర్లను చేర్చడం, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, పిల్లలకు మంచి విద్య అందించాలనే లక్ష్యంతో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జిలు పెంచడం జరిగిందని అన్నారు. రైతును రాజు చేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వచ్చిన మొదటి 9 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలు 25 లక్షల రైతన్నలకు చెందిన రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తూ, ప్రతి సోమవారం నాడు లబ్ధిదారులు కట్టిన ఇంటి లెవెల్ ననుసరించి చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. వచ్చే ఏప్రిల్ నుండి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్, మండల తహసీల్దార్ సాంబ శివుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ సత్తుపల్లి ఏరియా ఉపాధ్యక్షుడి గా తీగల క్రాంతి కుమార్ నియామకం

**-ఉత్తర్వులు జారీచేసిన ఐఎన్టీయూసీ అధ్యక్షులు , సెక్రటరీ జనరల్ సంజీవరెడ్డి , జనక్ ప్రసాద్**



**సత్తుపల్లి సూర్య దినపత్రిక. డిసెంబర్ 31. కాంసెన్సీ రిపోర్టర్.**
సింగరేణి లో నూతనంగా ఏర్పడిన సత్తుపల్లి ఏరియాకు ఐఎన్టీయూసీ ఆల్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి , ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ లు సత్తుపల్లి ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ గా తీగల క్రాంతి కుమార్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తీగల క్రాంతి కుమార్ సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ , రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ లకు అత్యంత సన్నిహితుడుగా , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు ముఖ్య అనుచరుడిగా ఉంటూ , యూనియన్ బలోపేతానికి కృషి చేస్తూ ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తూ కార్మికుల మన్ననలు పొందిన నాయకుడని , ఈ నియామకం పట్ల సత్తుపల్లి సింగరేణి కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని , కష్టపడి పని చేసిన వారిని గుర్తించి ఐఎన్టీయూసీ నాయకత్వం పదవులను కేటాయించడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాపై నమ్మకంతో సత్తుపల్లి ఐఎన్టీయూసీ యూనియన్ బాధ్యతలు అప్పగించిన అధినాయకత్వానికి , జిల్లా మంత్రివర్యులు బట్టి విక్రమార్క , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు , స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్ , రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ , ప్రతి కార్మికుడి పక్షాన ముందుండి పోరాటం చేస్తూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు.

## నాడు నేడు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర..

**-పిఏ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పి ఆర్ ఓ విజయ్ కుమార్**
**-కారేపల్లిలో భీమవరపు కమల ఉపాధ్యాయురాలు పదవీ విరమణ సభలో..సీఎం పీఆర్వో దూదిపాళ్ళ విజయ్ ఉపాధ్యాయురాలు**
**-భీమవరపు కమలను ఘనంగా సన్మానించిన గ్రామస్తులు ఉపాధ్యాయులు..**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణిటకారేపల్లి డిశంబర్ 31ఊసింగరేణి గ్రామంలో పుట్టి సింగరేణి గ్రామంలోని జిల్లా పరిషత్ హై పాఠశాలలో చదువుకొని ఇదే స్కూల్లో ఉపాధ్యాయురాలుగా పనిచేసి చివరకు డిసెంబర్ 31 వ తారీకు పదవి విరమణ చేసిన భీమవరపు కమల ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీఆర్వో దూదిపాళ్ళ విజయ్ కుమార్ అన్నారు. కారేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో సైన్స్ టీచర్ గా చేసి ఉద్యోగ విరమణ చేసిన భీమవరపు కమల పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీఆర్వో దూదిపాళ్ళ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. కొత్త కమలాపురం ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక విద్యను అందించిన కమల టీచర్ నాతోపాటు నా గ్రామంలో ఎంతోమంది ఉన్నత స్థితికి చేరడానికి దోహదపడ్డారని కొనియాడారు .ఉపాధ్యాయులు విద్యార్థులకు జ్ఞానాన్ని నైపుణ్యాలను నేర్పించి వారిని సరైన మార్గంలో నడిపించే మార్గదర్శకులని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తు కు సరైన దిశా నిర్దేశం చేస్తూ..ఎందరినో తీర్చిదిద్ది వారి జీవితాల్లో వెలుగులు నింపగల శక్తి వంతులు ఉపాధ్యాయులే నని అన్నారు.అనంతరం కమల శ్రీనివాసరావు దంపతులను శాలువాతో సన్మానించారు.ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ,బంధువులు, విద్యార్థులు కమల శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి సర్పంచ్ మేదరి వీరప్రతాప్,సింగరేణి కాలరీస్ డీజీఎం హరి ప్రసాద్,హైస్కూల్ హెడ్మాస్టర్ శ్యామ్, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, రిటైర్డ్ ఎంఈఓలు నున్న అప్పారావు,యేసుదాసు,రిటైర్డ్ ఉపాధ్యాయులు గాలి రంగారావు,ఎండీ బాబు, చెవుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలో అభివృద్ధి పనుల చేపట్టాలి

**-గ్రామ సర్పంచ్ ధీరావత్ ఆశోక్ రాణి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
గ్రామ పంచాయతీ లో అభివృద్ధి పనులు చేపట్టాలని మంగాపురతండా సర్పంచ్ ధీరావత్ ఆశోక్ రాణి సూచించారు.స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామ సభ ను నిర్వహించారు...ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించాల్సిన అభివృద్ధి పనుల పై చర్చ చేపట్టారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న అత్యవసర పనులను శర వేగంగా చేపట్టి...పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం నుంచి నిధులు ఆలస్యమైనప్పటకీ పనులు ఆపకుండా పూర్తి చేసేందుకు కార్యాచరణ ను రూపొందించ నున్నట్లు పేర్కొన్నారు. సైడ్ డ్రైయిన్స్ క్లీనింగ్,దోమల నివారణ కు పాగింగ్,వన నర్సరీ ఏర్పాటు,తాగునీటి సరఫరా కు ఇబ్బంది లేకుండా పనులు చేపడతామని అన్నారు.ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ నాగరాజు,పంచాయతీ కార్యదర్శి,రాధాకృష్ణ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలు: ప్రియదర్శినిలో నూతన సంవత్సర వేడుకలు








**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు 2026ను ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, అధ్యాపకులు, సిబ్బంది పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ,నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలు, కొత్త అవకాశాలను తీసుకురావాలని, విద్యార్థినులు విద్యతో పాటు విలువలను అలవరుచుకొని, సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని, 2026 సంవత్సరం విద్యార్థినుల జీవితాల్లో విజయాలు, సాధనలతో నిండిన సంవత్సరంగా నిలవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. గోపాల్ మాట్లాడుతూ "కొత్త సంవత్సరం అంటే కేవలం క్యాలెండర్ మార్పు కాదు, ఆలోచనల మార్పు, లక్ష్యాల పునఃసంఘటన, విజయాల దిశగా కొత్త ప్రయాణమని, విద్యార్థినులకు అకాడమిక్ పురోగతి, నైపుణ్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడాలని, ప్రియదర్శిని కళాశాల విద్యార్థినుల సమగ్ర అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రతి విద్యార్థిని తన లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని ముందుకు సాగాలని ఉన్నత శిఖరాలను అందుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ,మారుతున్న సాంకేతిక ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థినులు నూతన నైపుణ్యాలను అలవరుచుకోవాలని , 2026 సంవత్సరం విద్యార్థినుల అకాడమిక్ ప్రయాణంలో కీలక మైలురాయిగా నిలవాలని తెలిపారు. ఈ వేడుకలలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని ఈ నూతన సంవత్సర ఆరంభ వేడుకల సందర్భంగా కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది.

# చావా సంస్మరణ సభలో నివాళులర్పించిన బాలసాని



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**
పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణి గ్రామంలో బుధవారం జరిగిన చావా వెంకటేశ్వరరావు – సుగుణమ్మ దంపతుల సంస్మరణ సభకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ హాజరై వారి చిత్రపటాలకు పుష్పాలు నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు సంఘం నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

# తోకలఉపేందర్ మరణం మాస్ లైన్ ప్రజా పందాకు తీరని లోటు.....

**-నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోవడం బాధాకరం......**

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా రాష్ట్ర కార్యదర్శి పో టు రంగారావు**






**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఘనంగా నివాళులర్పించిన పలు పార్టీల నాయకులు కార్యకర్తలు తాను నమ్మిన సిద్ధాంతం వెలుగులో కడవరకు కమ్యూనిస్టు కార్యకర్తగా పనిచేసిన తోకలు ఉపేందర్ మరణించడం మాస్ లైన్ ప్రజాపంథాకు తీరనిలోటని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులై పని చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. ఖమ్మం రూరల్ మండల పరిధిలోని ఎం వెంకటయ్య పాలెం గ్రామానికి చెందిన మాస్ లైన్ ప్రజాపందా సీనియర్ నాయకుడు, మండల కమిటీ సభ్యుడు తోకల ఉపేందర్ అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం అయన మృతదేహాన్ని రంగారావు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండి విప్లవోద్యమంలో పనిచేసిన ఉపేందర్ ఆకస్మికంగా అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు.. ఆయన కుటుంబానికి ప్రజాపందా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.. అనేక నిర్బంధాలను ఎదుర్కొని జైలు జీవితాన్ని సైతం అనుభవించాడని ఒక మిలిటెంట్ కార్యకర్తను పార్టీ కోల్పోయింది అన్నారు.. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రంగారావు పిలుపునిచ్చారు.. అదేవిధంగా మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య మాట్లాడుతూ సుమారు 40 సంవత్సరాల నుండి గ్రామంలో పార్టీ నిర్మాణంలో ఉపేందర్ ది క్రియాశీలక పాత్ర అని అన్నారు.. అనంతరం మాస్ లైన్ నాయకులు కుర్ర వెంకన్న మలీది నాగేశ్వరరావు, రెంటాల యాదగిరి, దొండేటి సత్యం, మందటి వెంకటరమణ, శీలం శ్రీనివాస్, బాలిన యాదగిరి, అశోక్,రామయ్య, పుల్లయ్య క శ్రీనివాస్,గ్రామ సర్పంచి ఎగినేటి విజయ్ కుమార్, సిపిఎం నాయకులు ప్రసాద్, చావ నాగేశ్వరరావు, న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి సేలం సుదర్శన్, అంగిడి మధు మొగిలి మధు, నాగరాజు కాంగ్రెస్ నాయకులు నాగమణి, రాయుడు,నాగయ్య,టిఆర్ఎస్ నాయకులు మట్టా వెంకటేశ్వర్లు, సతీష్ తదితరులు మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.. అనంతరం గ్రామంలో నిర్వహించిన ఉపేందర్ అంతిమయాత్రలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు నాయకులు తో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి..

**- కూసుమంచి ఎస్సై నాగరాజు**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కూసుమంచి ఎస్సై నాగరాజు బుధవారం మండల ప్రజలకు సూచించారు. పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. వేడుకలను కుటుంబ సమేతంగా ఇళ్లలోనే సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ దాడులు బెదిరింపులు రోడ్లపై వెళ్లే వారిని ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తల్లిదండ్రుల తమ పిల్లలను అనవసరంగా బయటకు పంపి ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. విద్యార్థులు యువత నూతన సంవత్సరాన్ని ఉన్నత లక్ష్యాల నిర్దేశంతో ప్రారంభించి భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఎస్ఐ నాగరాజు సూచించారు.

# గోడగడి యారంలు అందజేత



**వైరా సూర్య ఆర్ సి ః**
వైరా మున్సిపాలిటీ పరిధిలో 14వ వార్డు నందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గోడ గడియారాల ను గిఫ్ట్ గా ప్రజలకు అందించడం జరిగిందివైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సహకారంతో వైరా మున్సిపాలిటీ 14 వ పుర ప్రజలకు నూతన సంవత్సర సందర్భంగాడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గారి పోటో తో కలిగి ఉన్న గోడ గడియారాల ను వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ముఖ్య అతిథులుగా వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... 2025 నుంచి 2026 నూతన సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ నూతి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులుపువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గార్లు మా తరపున మీ అందరికీ గోడ గడియారాల ను గిఫ్ట్ గా అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపమని పంపినారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారాల్లోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ వైరా మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తూ ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కృషితో ఇంకా మరింత అభివృద్ధి చేసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పమ్మి వెంకయ్య, గొల్లపూడి కృష్ణారావు, కొల్లి రమేష్, భూక్యా రాముడు, వీరంశెట్టి సీతారాములు, తేజవత్ నాగేశ్వరరావు, వాంకుడోతు భిక్యా, తేజవత్ స్వామి, పమ్మి విజయ్ కుమార్, పమ్మి గోపాల్ కర్లకంటి నవీన్, తదితలు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి శాంతి, సుఖసంతోషాలు, ఆరోగ్యం తీసుకురావాలని ఆకాంక్షించారు. గత సంవత్సరంలో ప్రజల సహకారంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. కార్మికులు, రైతులు, యువత, మహిళలు అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ముందుకు వెళతానని, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో మరింత పురోగతి సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ధ్యేయమని అన్నారు. ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. నూతన సంవత్సరం ఆశలు, అవకాశాలతో నిండి ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని కోరారు. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా సేవలందిస్తానని ఎమ్మెల్యే కూనంనేని స్పష్టం చేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి శాంతి, ఆరోగ్యం, సుఖసంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సిపిఐ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. కార్మికులు, రైతులు, పేదల హక్కుల పరిరక్షణకు పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ సమతుల్యంగా అమలయ్యేలా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలతో ముందుకు సాగే సంవత్సరం కావాలని కోరారు. ప్రజల మద్దతుతో సిపిఐ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని సాబీర్ పాషా స్పష్టం చేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ జితేష్




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి తనను కలిసేందుకు వచ్చే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు బొకేలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమేనని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, తదితర అవసరమైన సామగ్రిని అందించాలని ఆయన సూచించారు. ఈ విధంగా అందించే సామగ్రి పేద విద్యార్థుల చదువుకు ఎంతగానో ఉపయోగపడుతుందని,సేకరించిన విద్యా సామగ్రిని త్వరలో అర్హులైన విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకల్లో డిజె సౌండ్ నిషేధం

### హద్దులు దాటితే కఠిన చర్యలు తప్పవు

### భద్రాచలం ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్...




భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్ )- నూతన సంవత్సరం ఏ పద్యంలో ప్రజలు ఆనందంగా, ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని, హద్దులు దాటితే చర్యలు తప్పవని, కొత్త సంవత్సరం వేడుకల్లో పోలీసులు సూచనలు తూచ తప్పకుండా పాటించాలని భద్రాచలం ఏఎస్పీ విక్రమ్ కుమార్ సింగ్ ప్రజలకు సూచించారు.భద్రాచలం పట్టణం లో 2026 నూతన సంవత్సర వేడుకల పేరుతో రోడ్లపై హంగామా సృష్టిస్తూ, అతిగా హద్దు మీరి ప్రవర్తిస్తే అటువంటి వారిపై పోలీసులు చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు.కొత్త సంవత్సరాన్ని స్వాగతించడం ఓ వేడుకగా ఉండాలని, వేధింపులకు హింసకు కారణం కారాదని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదు. మద్యం సేవించి వాహనం నడుపుతూ ప్రమాదాలకు కారకులు కాకూడదన్నారు. నడిపితే కఠిన చర్యలు తీసుకోబడుతుశీ ద ని, శాంతి భద్రతలు కాపాడడంలో రాజీ ఉండదన్నారు. వాహానాలతో శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహానాలు సీజ్ చేస్తామన్నారు. అధిక వేగంతో వాహానాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి కావున నెమ్మదిగా నడపాలని సూచించారు. తల్లి దండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వవద్దని కోరారు. పట్టుబడితే మైనరుపై, వాహానం ఇచ్చిన యాజమానిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్రమములు నిర్వహించరాదన్నారు. పరిమితి మించి డీజే సౌండ్ వాడరాదని, ప్రజలను భయాందోలనకు, ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్స్, ఆర్కెస్ట్రా, సౌండ్ సిస్టమ్ లేదా అత్యధిక మోతాదులో గల సౌండ్ సిస్టమ్ డి.జె వంటి ఏర్పాట్లు నిషేధించడం జరిగిందన్నారు. ఎందుకంటే కొన్ని ప్రదేశాలలో వృద్ధులు లేదా అనారోగ్యంతో బాదపడుతున్న వారికి, గుండె జబ్బులు ఉన్నవారి ప్రాణాలకు వాటి వల్ల ముప్పువాటిల్లే అవకాశం ఉందన్నారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం, మహిళలు, పిల్లల భద్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మహిళల పట్ల అసభ్య ప్రవర్తనకు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘర్షణలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహానాలతో ర్యాలీగా వెళ్లడం లాంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతిక్రమించినా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు అని ఆయన హెచ్చరించారు.

## ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోండి : సీఐ




టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని టేకులపల్లి సిఐ. బత్తుల సత్యనారాయణ టేకులపల్లి పోలీస్ సర్కిల్ పరిధిలోని ప్రజలను కోరారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. నూతన సంవత్సర వేడుకల నిబంధనలకు సంబంధించి పలు సూచనలు చేశారు. మద్యం మత్తులో రోడ్లపై వేగంగా ఇష్టారాజ్యంగా, వాహానాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్కెస్ట్రా, సౌండ్ సిస్టం, డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే లను ఆర్కెస్ట్రాలను సౌండ్ సిస్టంలను ఏర్పాటు చేస్తే ,కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి టేకులపల్లి పరిధిలోని 3 సర్కిళ్లలో ,టేకులపల్లి, బోడు, ఆళ్లపల్లి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 4 ప్రత్యేక పోలీస్ బృందాల తో ,స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తారని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగటం నిషేధించామన్నారు. మైనర్లు, యువకులు బైకు రైడింగులు చేసి ప్రమాదాలకు కారణం కావద్దని సూచించారు. మైనర్లకు బైకులు ఇచ్చే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి , బోడు, ఆళ్లపల్లి. ఎస్ ఐ లు. రాజేందర్, పి. శ్రీనివాసరెడ్డి, సోమేశ్వర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : ఎమ్మెల్యే పాయం



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)- పినపాక నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, అధికారులకు మరియు పుర ప్రముఖులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతీ ఒక్కరూ న్యూ ఇయర్ లో సుఖ సంతోషాలతో.. ఆయురారోగ్యాలతో ఉండాలని,అందరి కుటుంబాలలో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.

## అనారోగ్యంతో మృతి చెందిన చంద్రయ్య



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ జిన్నెలగూడెం గ్రామానికి చెందిన చిట్టిమల్ల చంద్రయ్య (60) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. గత సంవత్సరం నుంచి బాధపడుతూ మంగళవారం తెల్లవారుజామున కుటుంబం పెద్దదిక్కు చనిపోవడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వారి భార్యలు వెంకటమ్మ, లక్ష్మీ, ఉన్నారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ జిన్నెలగూడెం గ్రామానికి చెందిన చిట్టిమల్ల చంద్రయ్య అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. సర్పంచ్ సుతారి రమాదేవి భర్త కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కృష్ణ, ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించి చంద్రయ్య భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి రూ 2000 లు ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేందర్, రామారావు, దొడ్డి రాము, నాగార్జున్, మల్లేష్, బాబు, సురేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ నమ్మకాన్ని కాపాడుకోవాలి





**టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు**

**కొత్తగూడెంలో ముత్తుట్ ఫైనాన్స్ బ్రాంచ్ ప్రారంభం**

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –** పట్టణపరిధిలోని గల పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ముత్తూట్ మినీ ఫైనాన్సర్స్ గోల్డ్ లోన్ నూతన బ్రాంచ్ ను టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగాసీతారాములు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలను అందిస్తూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆయన సూచిస్తూ అనతి కాలంలోనే వ్యాపార పురోభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు కరీంపాషా, ఓబీసీ జిల్లా సెక్రెటరీ బొబ్బాల.వెంకట్ యాదవ్, ప్రముఖ న్యాయవాది తెల్లబోయిన రమేష్, వీరభద్రం, రవి, ఖమ్మం ఏరియా మేనేజర్ ఎం.సందీప్ కుమార్, కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ ఎనుముల సత్యనారాయణ , పాల్వంచ బ్రాంచ్ మేనేజర్ రమేష్, డి.ఉదయభాస్కర్ , ఖలీల్ పాషా , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా**

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు, అధికారులకు, పుర ప్రముఖులకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పినపాక మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతీ ఒక్కరూ న్యూ ఇయర్‌లో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అందరి కుటుంబాలలో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.



## మృతి చెందిన కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే రేగా భరోసా

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈసం దూలయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన సంగతి విధితమే. వారి దశదినకర్మలకు వారి కుమారుడు ఈసం సాంబశివరావుతో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు చరవాణి ద్వారా మాట్లాడి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారావు,మాజీ జడ్పిటిసి హనుమంతరావు కార్యకర్తల చేతుల మీదుగా వారి కుటుంబానికి రూ 10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోపరేట్ చైర్మన్ గొగ్గెల రామయ్య, ఉప సర్పంచ్ హరీప్,మండల ఉపాధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆదం, లక్ష్మయ్య,సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లు భూమి పూజలో సర్పంచ్, ఉప సర్పంచ్

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల 16వ వార్డు, ఉడతనేని నగర్ గ్రామానికి చెందిన సాయిని కమలకుమారి ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లు పాల్గొన్నారు. పేదవాడి సొంతింటి కలను నెరవేర్చిన గొప్ప నాయకుడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అని.. ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా అర్హులైన పేదవారికి పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి అవకతవకలు లేకుండా నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేయాలని అధికారులకు సర్పంచ్, ఉపసర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు సభ్యులు బానోతు గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చారీ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : మచ్చా వెంకటేశ్వర్లు




**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) –** 2025 సంవత్సరానికి ముగింపు పలుకుతూ 2026 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ జిల్లా ప్రజలకు సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న కాలంలో ప్రజలు ఐక్య మత్యంతో కుల, మతాలకు అతీతంగా అన్నదమ్ముల వలె మెలగాలని, ప్రజలపై పడుతున్న భారాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. యువత ఎటువంటి చెడు మార్గాల వైపు వెళ్లకుండా, వ్యసనాలకు లోనూ కాకుండా తమ శ్రమను నమ్ముకొని జీవించాలన్నారు. ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా యువత ఉద్యమించాలని, పాలక ప్రభుత్వాలపైన తమ నిరసన వ్యక్తం చేసి హక్కులు సాధించుకోవాలని కోరారు . ఎటువంటి నిరుత్సాహ, నిరాశలకు గురికాకుండా తమ జీవితాలను మలసుకోవాలని నేటి యువతరాన్ని కోరుతున్నాను. మహిళా సంక్షేమం, రైతు, కార్మిక పేద, మధ్యతరగతి ప్రజలు రోజువారి తమకు ఎదురవుతున్న సవాళ్లను, ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ మనోధైర్యంతో ముందుకు పోతూ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## పిఆర్ టియుటిఎస్ 2026 గోడపత్రిక ఆవిష్కరణ

**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ నిస్ )–** భద్రాచలం చర్ల రోడ్డులో ఉన్న నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బుధవారం పి ఆర్ టి యు టి ఎస్ 2026 ఏడాదికి సంబంధించిన బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధనుకొండ శ్రీనివాసరావు, కారంపూడి దశంబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు శ్రీనివాసరావు, భద్రాచలం మండల శాఖ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కృష్ణ, తెల్లం రామకృష్ణ, దుమ్ముగూడెం మండల శాఖ అధ్యక్షులు దగ్గుపల్లి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు పటేల్ ,జిల్లా మహిళా నాయకులు వీరమ్మ, పి ఆర్ టి యు కార్యకర్తలు మూర్తి, రమణ, ఆదినారాయణ, పవన్ కుమార్, సింధు భార్గవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు కొనకంచి శ్రీనివాసరావు సహకరించారు.



## ప్రభుత్వ కళాశాలకు బెంచీల వితరణ

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ పాల్వంచ వారి ఆధ్వర్యంలో బుధవారం టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బెంచీల వితరణ చేశారు. కంపెనీ సి ఎస్ ఆర్ పథకంలో భాగంగా కళాశాలకు 50 స్టూడెంట్ బెంచీలను వితరణగా అందజేశారని ప్రిన్సిపాల్ సులోచన రాణి తెలిపారు. కళాశాలకు స్టూడెంట్ డెస్క్ బెంచీలను వితరణ చేసినందుకుగాను నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ పాల్వంచ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## అమృతమ్మ జ్ఞాపకార్థంగా బల్లలు వితరణ



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని మర్కోడు గ్రామానికి చెందిన అమృతమ్మ అనారోగ్యంతో గత వారం రోజుల క్రితం మృతి చెందిన సంగతి విధితమే. వారి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు దాతలు యాసరపు జనార్ధన్ శైలజ దంపతులు ప్రజలు కూర్చోవడానికి నిలయంగా బల్లలను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుతారి రమాదేవి, ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్,గౌడ పెద్ద తాళ్లపల్లి వెంకన్న,యాసరపు బాబు, వార్డు మెంబర్లు నరేందర్, రామారావు, నాగార్జున,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సుతారి కృష్ణ, లాలు బాబు, కీసరి బాబు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కనుమరుగవుతున్న సిఎస్‌సి సెంటర్లు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** జిల్లా వ్యాప్తంగా సిఎస్ సి సెంటర్లు కనుమరుగవుతున్నట్లు జిల్లా సిఎస్ సి సొసైటీ జాయింట్ సెక్రెటరీ ధరావత్ సాయి కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. కామన్ సర్వీస్ సెంటర్ అంటే ప్రజలకు అంతగా తెలియకపోవచ్చు కాని, సిఎస్ సి అంటే సమాజంలో కొంతమేరకు అవగాహన కలదని, కేంద్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి పౌర సంక్షేమ పథకములను, ప్రజలకు చేర్చుటలో కీలకంగా సిఎస్ సి నిర్వహకులు బాధ్యతను వహిస్తారన్నారు. కాని ఈ మధ్య జరిగే పరిణామాములు ,చాలా పెనుమార్పులకు కారణం అవుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు, రాష్ట్ర పరిధిలో ఉన్న మీసేవ సెంటర్లకు ఇస్తూ, ఉండటం అలాగే కేంద్ర ప్రభుత్వం యొక్క ఆధీనంలో ఉండే పాన్ కార్డు, ఆధార్ కార్డ్ ,ఓటర్ కార్డ్ ,ఆరోగ్యశ్రీ ,రేషన్ కార్డ్ ,రైతు గుర్తింపు కార్డు లాంటి మొదలైన పథకములను మీసేవ సెంటర్ లకు ఇస్తూ ఉండటం, మూలంగా సిఎస్ సి సెంటర్ లకు తీవ్రమైన నష్టం చేకూరుస్తూ ఉన్నదన్నారు. ఈ విధంగానే జరిగితే ముందు, ముందు రానున్న రోజుల్లో తెలంగాణలో సి ఎస్ సి సెంటర్లు కనుమరుగు అయ్యే అవకాశం కలదన్నారు.

## నూతన సంవత్సర 2026 కోర్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర 2026 కోర్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లాప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్, ఇతరు న్యామూర్తులు హాజరై క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ వెల్లంకి వెంకటేశ్వర్లు,జిల్లా కన్వీనర్ పడిసిరి శ్రీనువాసరావు మరియు టీపీసీసీ లీగల్ సెల్ జిల్లా నాయకులు ఆర్,విజయ్ కుమార్ వై,బాబూరావు,జి మహేష్,వి సుధాకర్ పప్పుల ప్రసాద్,జి నాగ రాజు ,మాలోత్ ప్రసాద్ .కె కుమార్ ,దొడ్డ ప్రసాద్ ,టి రమేష్ కె నవీన్ ,దేవదాస్ జి. శాంత తదితర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కొత్తగూడెం ఏరియాలోని ఎస్సి డబ్ల్యూ ఎస్ ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్

### కొత్తగూడెం ఏరియా సింగరేణి యాజమాన్యం



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్ )– సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న ఎస్ సి డబ్ల్యు ఏ ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను బుధవారం నిర్వహించడం జరిగింది. క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు 13మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకొగా వారి యొక్క అర్హత, కేటగిరి, పదవిని బట్టి పూర్తి పారదర్శకతతో వారికి క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించి వారికి క్వార్టర్స్ ను కేటాయించటం జరిగింది. 13 దరఖాస్తులకు గాను 05 మంది వారి అర్హతకు తగిన క్వార్టర్స్ ను తీసుకోగా, 01 ఒక్కరు కౌన్సిలింగ్ కి హాజరై క్వార్టర్స్ తీసుకోలేదు. మరో 07 మంది కౌన్సిలింగ్ కు హాజరు కాలేదు.ఈ కార్యక్రమంలో డివై పిఎం జి. హరీష్, తో పాటు కొత్తగూడెం ఏరియా ఏ.ఐ.టి.యు.సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి సెంటర్ కమిటీ మెంబర్ బి. రాజేశ్వరరావు, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, క్వార్టర్స్ కౌన్సిలింగ్కు హాజరైన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

## పొంగిలేటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దమ్మలపాటి వెంకటేశ్వరరావు



ఇల్లందు ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఆయన నివాస గృహంలో ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర రావు మర్యాదపూర్వంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ కౌన్సిలర్లు మొగిలి లక్ష్మి – ఈశ్వర్,సయ్యద్ ఆజాం, వారా రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు కార్తీక్ పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డిని కలిసిన జాజుల, మడత



ఇల్లందు ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ వెంకట్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన బిసి కులాల 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి తమ వంతు సహాయ సహకారాలను అందించాలని కోరారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలి

### బి సి రిజర్వేషన్ సాధన తెలంగాణ జేఏసీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్




ఇల్లందు ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్)– బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలనే ప్రధాన డిమాండ్ తో అఖిలపక్ష పార్టీలు, సామాజిక ఉద్యమ సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాదులో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించాయి. ఈ సమావేశంలో పాల్గొన్న ఇల్లందు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్, బిసి కులాల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చేది బిక్ష కాదని, ఇది సామాజిక హక్కు అని అన్నారు. దేశవ్యాప్తంగా బిసిలను సంఘటితం చేస్తున్న శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో మనమందరం ఏకం కావాలని, ప్రతి బీసీ బిడ్డ రిజర్వేషన్ సాధించేవరకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బిసి ఉద్యమాలను ఉధృతం చేయడం ద్వారా మన శక్తి ఏమిటో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ ఇంకా అగ్రవర్ణాల చెప్పు చేతల్లోనే ఉండవలసి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు షబానా

మణుగూరు ఆర్ సి ; పినపాక, సూర్య(మేజర్ న్యూస్)– నియోజకవర్గ ప్రజలకు..కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు ఎం డి షబానా బేగం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని..ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. తోటి మహిళలకి.. అన్నదమ్ములకు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే నా తోటి అక్షర మహిళా మండలి సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఐలు 2026 వాల్ క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా జడ్జ్ వసంత్ పాటిల్






కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) ఆల్ ఇండియా యూనియన్ (ఐలు) 2026 వాల్ క్యాలెండర్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ ఆవిష్కరించారు. బుధవారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఐలు కోర్టు పాకెట్ క్యాలెండర్ ను కూడా జిల్లా జడ్జి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ పాటిల్ మాట్లాడుతూ గత నాలుగేళ్ల నుండి ఐలు కోర్టు క్యాలెండర్ తీసుకురావటం అభినందనీయమన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం ఐలు ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కేక్ కటింగ్ కార్యక్రమంలో జిల్లా జడ్జి కేక్ కటింగ్ చేశారు. ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుచరిత, రెండవ అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ రవికుమార్, మణుగూరు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ సూరెడ్డి,కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, ఐలు నేషనల్ కౌన్సిల్ సభ్యులు జలసూత్రం శివరాంప్రసాద్, ఐలు జిల్లా అధ్యక్షులు యమ్.వి.ప్రసాదరావు, ఐలు రాష్ట్ర కార్యదర్శి పోనుగోటి కిషన్ రావు, కటికం పుల్లయ్య మీసాల వెంకటేశ్వర్లు, ఐలు మహిళా వింగ్ కమిటీ సభ్యులు గాదె సునంద జి.కే.అన్నపూర్ణ కొత్తగూడెం కోర్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రావిలాల రామారావు, కిలారు పురుషోత్తం రావు,కోర్టు కమిటీ నాయకులు దుంద్రు రమేష్, నంబూరి రామకృష్ణ, దూదిపాల రవికుమార్, తెల్లబోయిన రమేష్, ఉప్పు అరుణ్, పగిడిపల్లి రవి, దేశబోయిన రాజేందర్, అభిషేక్, కోర్సా పాపారావు, మణుగూరు కోర్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పోశం భాస్కర్, రామ్మోహన్, భద్రాచం కోర్టు కమిటీ అధ్యక్షుడు బందారు అరుణ్ చంద్, తదితరులు పాల్గొన్నారు

## కొమరారంలో విద్యుత్ శాఖ పల్లె బాట

### 132/33 కే. వి ఇల్లందు ఉపకేంద్రాను పరిశీలన డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్, సిఈ ఆపరేషన్ రాజు చౌహాన్



ఇల్లందు ఆర్సీ, సూర్య (మేజర్ న్యూస్) – విద్యుత్ శాఖ అధికారులు డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్ సి ఈ ఆపరేషన్ రాజు చౌహాన్ బుధవారం ఇల్లందు లోని 132/33 కే.వి ఉపకేంద్రం ను పరిశీలించి ఇల్లందు మండలం యొక్క వోల్టేజ్ , మాక్సిమం, మినిమం లోడ్ వివరాలు తెలుసుకొని వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందించుటకు ట్రాన్స్కో సి ఈ రాంకుమార్, ట్రాన్స్కో డి ఈ స్వామి తో చర్చించి పలు సూచనలు చేసారు. వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించటమే లక్ష్యం గా పని చేస్తున్నామని డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్ తెలియచేసారు. సందర్భంగా బుధవారం నాడు కొమరారం గ్రామం లో పల్లె బాట నిర్వహించడం జరిగినది. రైతులతో ముఖాముఖీలో,రైతులు బోర్ మోటార్ ల దగ్గర తప్పనిసరిగా కెపాసిటర్ లు అమర్చుకోవాలని, రైతులు తమంతటా తాము ఎటువంటి రిపేర్ లు చేయరాదని ఎటువంటి సమస్య ఉన్న 1912 కు పిర్యాదు ఇవ్వవలెనని కోరారు. విద్యుత్ భద్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. కొమరారం 33/11 కే.వి ఉపకేంద్రాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ ఆపరేషన్ మహేందర్, డి ఈ ఆపరేషన్ రంగస్వామి డి ఈ మార్కెటింగ్ వెంకటేశ్వర్లు ఏ డి ఈ ఆపరేషన్ ఇల్లందు రామారావు, ఏ ఈ ఆపరేషన్ ఇల్లందు రూరల్ హనీషా, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.